# కట్‌పీస్ కుమార్


ఇందు హరికుమార్



# కటీపీస్ కుమార్

కథ, బొమ్మలు:
ఇందు హరికుమార్

అనువాదం:
పి. భాగ్యలక్ష్మి



మంచి పుస్తకం 20వ సంవత్సర ప్రచురణ



వస్తువులు తయారు చేయటం
అంటే కుమార్‌కి చాలా ఇష్టం.





అగ్గిపెట్టెలతో పుస్తకాలు, బొమ్మలు తయారు చేస్తాడు. సీసా మూతలతో చిడతలు చేస్తాడు. పాత బట్టలతో తన బొమ్మలకి దుస్తులు కుడతాడు. అమ్మ ప్రేమగా అతన్ని 'నా కట్‌పీస్ కుమార్' అని పిలుస్తుంటుంది.



ఒక రోజు కుమార్ ఆడుకుంటూ ఉండగా అతని పక్కన అమ్మ కూర్చుంది. అతని భుజాల చుట్టూ చేతులు వేసి, “కుమార్, నీకు ఒక విషయం చెప్పాలి. ఇంకొక మూడు నెలల్లో మన ఇంటికి పాపాయి రాబోతోంది. నీకు చెల్లెలో, తమ్ముడో పుట్టబోతున్నారు. నువ్వు ఏమంటావు?” అంది.



అమ్మని కౌగిలించుకుని, “ఓఁ! నాకు చెల్లెలు అంటే ఇష్టం. తమ్ముడు అయినా ఇష్టమే అనుకో. బుజ్జి పిల్లలు అంటే నాకు ఇష్టం. పుట్టబోయే పాపాయి కోసం ఏదైనా తయారు చేస్తాను.”



‘ఏమి తయారు చెయ్యాలి?’ అతను ఎంతగానో ఆలోచించాడు.

ఎప్పుడూ పాపాయితో ఉండే లాగా ఏదైనా తయారు చెయ్యాలని కుమార్ అనుకున్నాడు. దాన్ని తాకగానే పాపాయికి హాయిగా ఉండాలి.



బడిలో, ఇంటి దగ్గర ఉన్నప్పుడు ఎంతో ఆలోచించాడు కుమార్. రేయింబగళ్లూ అతను దాని గురించే ఆలోచిస్తూ ఉన్నాడు.





ఒక ఉదయం అతను ఇంకా పక్క మీద దొర్లుతూ ఉండగా, ‘రజాయి! ఒక రజాయిని తయారు చేస్తాను. పాపాయిని వెచ్చగా ఉంచుతాను,’ అన్న ఆలోచన వచ్చింది.

కానీ బట్ట ఎక్కడి నుండి తేవాలి?


RATHI SUR
RATHI SUR
RATHI SUR
RATHI SUR



“చినిగిన నా పాత జాకెట్
లోంచి సూర్యుడిని
తీసుకోవచ్చు,” అమ్మ
చెప్పింది.

“నా పాత చీర నుండి
అలలు ఇస్తాను,” అంది
అమ్మమ్మ.



తన నూలు చొక్కా నుండి నాన్న ఒక జేబు ఇచ్చాడు.


తన దగ్గర ఉన్న చిన్న పసుపుపచ్చ బట్ట ముక్క ఇచ్చింది నానమ్మ.




అన్నిటికంటే
అందమైనవి మాత్రం
బట్టలు కుట్టే చాంద్
మాస్టర్ ఇచ్చాడు.
ఎంత బాగున్నాయో
చూడండి!



అన్నిముక్కలను వేరు చేసి, వాటిలో తనకి నచ్చిన వాటిని ఎంచుకున్నాడు కుమార్. పసుపుపచ్చ, ఎరుపు, ఆకుపచ్చ రంగు ముక్కల నుంచి నక్షత్రాలను, సూర్యుడిని, పడవలను కత్తిరించాడు. వాటిని అందంగా అమర్చాడు. సూదిలోకి దారం ఎక్కించి కుట్టటం మొదలు పెట్టాడు.








అతను కుట్టిన వరసలు కొన్ని తిన్నగా, కొన్ని వంకరగా,
మరికొన్ని వంపులుగా అలల లాగా ఉన్నాయి.
అంతేకాదు, కొన్ని గుండ్రంగా కూడా ఉన్నాయి.





ఎడమ నుండి కుడికి,
పై నుండి కిందకి కుట్లు
వేశాడు.





ప్రతి రోజూ బడికి వెళ్లే ముందు, బడి నుంచి వచ్చాక కుమార్‌కి అదే పని. “అడుగు వైపున ఒక పాత చీరను లైనింగ్ వేసి కుట్టు,” అంది అమ్మమ్మ. చీరని లైనింగ్ వేసి కుట్టడంలో అతనికి అమ్మమ్మ సాయం చేసింది. మూడు నెలల్లో అందమైన రజాయి తయారు అయింది.

పాపాయి కోసం ఇంటి దగ్గర ఏమి ఎదురు చూస్తోందో చూడండి.









# కట్‌పీస్ కుమార్

కథ, బొమ్మలు: ఇందు హరికుమార్
అనువాదం: పి. భాగ్యలక్ష్మి

**CUTPIECE KUMAR**

Telugu Translation of English **CUTPIECE KUMAR**
Story & Illustrations : Indu Harikumar
Telugu Translation : P. Bhagya Laxmi
Design: Kanak Shashi
Edited by: Vinatha Viswanathan, Shailaja Srinivasan, Kokil Chaudhary



The text is licensed under the Creative Commons license Attribution-Non-Commercial-NoDerivatives 4.0 International (CC BY-NC-ND 4.0) as in https://creativecommons.org/licenses/by-nc-nd/4.0/

Indu Harikumar and Eklavya, September, 2020
Telugu Translation : Manchi Pustakam, December 2024

You are free to copy and distribute the text with no change for non-commercial purposes with attribution to the original author, illustrator and publisher. For any other permissions, Eklavya and the illustrator must be contacted through the publisher.




First Edition : 2000 Copies, December, 2024
ISBN : 978-93-91967-67-3
Price : Rs. 75/-

Publisher, For Copies :
**Manchi Pustakam**
12-13-439, Street No.1, Tarnaka,
Secunderabad-500017.
(M): 9490746614,
email : info@manchipustakam.in,
website: www.manchipustakam.in

Original publisher:
**Eklavya Foundation**
Jamanlal Bajaj Parisar, Jatkhedi,
Bhopal - 462026.
Email : books@eklavya.in,
Website : www.eklavya.in

Printed at : Deccan Press, Hyderabad. Ph : 9059950055





ఇందు కుమార్ కళాకారిణి, రచయిత్రి. దొరికిన వస్తువులతో ఏమైనా చెయ్యాలంటే ఆమెకి చాలా ఇష్టం. కళను ఉపయోగించి పిల్లలకు ఆమె బోధించారు. అనేక పిల్లల పుస్తకాలు రాశారు, వాటికి బొమ్మలు వేశారు. దేశ, విదేశాలలో ఆమె కళ ప్రదర్శితమైంది. పని చేస్తున్నప్పుడు బాలీవుడ్ పాటలు పాడుకోవటం ఆమెకు ఇష్టం.

ఇంటికి కొత్తగా వచ్చే వ్యక్తి కోసం
కుమార్ చాలా ఆత్రుతగా ఎదురు చూస్తున్నాడు.
ఈ కొత్త వ్యక్తి కోసం ఏదైనా తయారు చెయ్యాలని
అనుకున్నాడు. ఆలోచించి, ఆలోచించి చివరికి
ఏం చెయ్యాలని అనుకున్నాడంటే...

₹75/-
ISBN : 978-93-91967-67-3
9 789391 967673

మంచి పుస్తకం 20వ సంవత్సర ప్రచురణ